

## దీపావళి శుభాకాంక్షలు

పాఠకులకు, ప్రకటన కర్తలకు, వ్యాపార వాణిజ్యవేత్తలకు, రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు, ప్రభుత్వ అధికారులకు, విద్యావేత్తలకు, సాహితీవేత్తలకు, కళాకారులకు, జర్నలిస్టులకు, విద్యార్థులకు, ప్రతి ఒక్కరికీ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు..

శుక్రవారం కార్యాలయానికి సెలవు.. కావున సంచిక వెలువడదు. పున: దర్శనం శనివారం..

ఇట్లు : - వరంగల్ వాయిస్ మేనేజ్ మెంట్


# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 45
పేజీలు : 12 | వెల: రూ.5/-

గురువారం
అక్టోబర్ 31, 2024

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


## వీడ్కోలు.. అదుర్స్

- విరమణ ఉద్యోగానికి మాత్రమే.. సేవకు కాదు
- కుసుమ సత్యనారాయణ ఆదర్శప్రాయుడు
- సమాజ సేవలో ఇక తరించాలి

10లో..




వివరాలు2లో..

# అంతా.. జీరో

- రోడ్డుపైనే టపాసుల విక్రయాలు
- కోట్ల టర్నోవర్..ప్రభుత్వానికి భారీ నష్టం
- సీజ్ చేసిన దుకాణం ఎదుటే అమ్మకాలు
- ప్రమాదమని తెలిసినా పట్టించుకోని అధికారులు
- భయాందోళనలో జనం
- ఫిర్యాదు చేసినా నో రెస్పాన్స్

టపాసుల దుకాణం ఏర్పాటు చేసేందుకు సవాలక్ష నిబంధనలు ఉంటాయి. ఫైర్ సేఫ్టీ, కార్పొరేషన్, విజిలెన్స్, ట్రాఫిక్, టాస్క్ ఫోర్స్ అధికారుల అనుమతులు తప్పనిసరి. అదే విధంగా విక్రయాలు జరిపే ప్రాంతంలో అగ్నిమాపక అధికారుల సూచనల మేరకు ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోవాల్సి ఉంటుంది. కాని చాలా ప్రాంతాల్లో ఇవేమీ లేకుండానే విక్రయాలు సాగిస్తున్నారు. అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని సాకరాశికుంట ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా శ్రీలక్ష్మీప్రసన్న ఫైర్ వర్క్స్ పేరుతో దీపావళి మందులు విక్రయిస్తున్న దుకాణంపై ఇటీవల టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి రూ.47.65 లక్షల విలువైన బాణ సంచా సీజ్ చేయడంతోపాటు ఇద్దరిపై కేసు నమోదు చేశారు. అయినప్పటికీ సీజ్ చేసిన దుకాణం ఎదుటే ప్రధాన రహదారిలోనే పల్లీలు..బఠానీల్లాగా టపాసులను విక్రయిస్తూ పోలీసులకు, విజిలెన్స్ అధికారులకే సవాల్ విసురుతున్నారు. కోట్లల్లో బిజినెస్ చేస్తూ..కనీసం వందల్లో కూడా బిల్లులు చూపించకుండా సాగుతున్న బాంబుల దందాలో ప్రభుత్వానికి పెద్దమొత్తంలో నష్టం వాటిల్లుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. రోడ్డుపై జరుగుతున్న విక్రయాలపై ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారే కరువయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. జరుగరానిది జరిగితే ఎవరు బాధ్యులు అంటూ ప్రశ్నిస్తున్నారు.

– వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి





# ఉల్లాసంగా.. ఉత్సాహంగా

- కన్నుల పండువగా నరకాసుర వధ
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- అలరించిన బాణసంచా విన్యాసాలు

11లో..









# అంతా.. జీరో

- రోడ్డుపైనే టపాసుల విక్రయాలు
- కోట్ల టర్నోవర్..ప్రభుత్వానికి భారీ నష్టం
- సీజ్ చేసిన దుకాణం ఎదుటే అమ్మకాలు
- ప్రమాదమని తెలిసినా పట్టించుకోని అధికారులు
- భయాందోళనలో జనం
- ఫిర్యాదు చేసినా నో రెస్పాన్స్



**వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి :** కోటి వెలుగుల కాంతుల్లో జరుపుకుంటున్న దీపావళి పండుగ టపాసుల విక్రయదారులకు లక్షల్లో లాభాలు అర్జించిపెడుతుంటే కొనుగోలు దారుల జేబుకు మాత్రం చిల్లులు పడుతున్నాయి. టపాసుల విక్రయాల్లో అంతా జీరో వ్యాపారమే సాగుతోంది. వారు చెప్పిందే రేటుగా మారుతోంది. అయితే బాంబుల షాపులకు నిబంధనలు వర్తించవా? రేట్లను నిర్ణయించింది ఎవరు? అమ్మకాలపై పర్యవేక్షణ చేస్తుంది ఎవరనే ప్రశ్నలు ఉద్భవిస్తున్నాయి. ఇతర వ్యాపారాలకు ఒక రూల్, బాంబుల వ్యాపారాలకు మరో రూల్ ఏంటని ప్రశ్నిస్తున్న వారి సంఖ్య పెరిగిపోతోంది. ఎలాంటి బిల్లులు లేకుండా అమ్ముతున్న జరుపుతున్నా అడిగేవారు కరువయ్యారు.

### పర్యవేక్షణ కరువు..

వరంగల్ లో బాంబుల అమ్మకాలపై పర్యవేక్షణ కరువు కావడంతో ఎవరికి వారు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. కొందరు జనావాసాల మధ్యే టపాసులు విక్రయిస్తుండగా, మరికొందరు పెద్దపెద్ద ఫంక్షన్ హాల్స్ లీజుకు తీసుకొని విక్రయిస్తున్నారు. మరి కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా ఏకంగా రోడ్డుమీదే బాంబులు విక్రయిస్తూ చుట్టు పక్కల వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.

### షాప్ సీజ్.. అయినా విక్రయాలు..

వారం రోజుల క్రితమే సాకరాశికుంట ప్రాంతంలోని శ్రీ లక్ష్మీప్రసన్న ఫైర్ వర్క్స్ టపాసుల దుకాణంపై టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి రూ.47.65 లక్షల విలువైన బాణ సంచా సీజ్ చేశారు. అయినప్పటికీ టపాసుల విక్రయాలు మాత్రం ఆగలేదు. రోడ్డుపైనే పందిరి వేసి విక్రయాలు సాగించడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీజ్ చేనిన దుకాణం నుంచే అక్రమ మార్గంలో పెద్ద మొత్తంలో బాణసంచా బయటికి తీసి విక్రయించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఎంతో కాలంగా జనావాసాల నడుమ టపాసుల దుకాణం నడుపడంపై స్థానికులు గతంలోనే పలు మార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. పోలీసుల సహకారంతోనే బహిరంగంగా రోడ్డుపైనే టపాసులు అమ్మడం దుకాణ యజమాని బరితెగింపుకు నిదర్శనంగా నిలుస్తోందంటున్నారు. బహిరంగంగా విక్రయాలు నిర్వహిస్తున్న సదరు టపాసుల దుకాణ యజమానిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### అంతా సిండికేట్..

బాంబుల షాపుల దుకాణాల యజమానులు సిండికేట్ గా మారి కోట్ల రూపాయల వ్యాపారాలు నిర్వహిస్తూ లక్షల ఆదాయాన్ని పొందుతున్నారు. కేవలం వారం, పది రోజుల పాటు వరంగల్ లో నిర్వహించే టపాసుల విక్రయాల్లో ప్రతి ఏడు పది కోట్లకు పైనే విక్రయాలు సాగుతున్నట్లు అంచనా వేస్తున్నారు. విక్రయాలకు బిల్లులు ఉండవు, తెలిసిన వాళ్లకు 90 శాతం, సామాన్యులకు 50 శాతం డిస్కౌంట్ పేరుతో వారికి నచ్చినట్లు అమ్మకాలు జరుపుతున్నా పట్టించునే వారే ఉండరు. లావేదేవీలన్నీ కాగితాల మీదనే నడుస్తున్నా వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ఏ మాత్రం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కిలో సేల్ పేరిట పెద్ద మొత్తంలో విక్రయాలు జరుగుతున్నా తూనికలు కొలతల శాఖ నిద్ర మత్తును వీడడం లేదు. పోలీసులు దాడులు చేసి అక్రమంగా నిల్వ ఉంచిన బాణ సంచాలను గతంలో పట్టుకోవడం జరిగింది, బయటపడనివి చాలానే ఉన్నట్లు ప్రచారం సాగుతోంది.

### ఏదైనా జరిగితే..

పోలీస్ పర్మిషన్ ఉంటే సరిపోతుందా? జరుపుతున్న అమ్మకాలపై బిల్స్ లేవు, పర్యవేక్షించే బాధ్యతను ఏ డిపార్ట్ మెంట్ తీసుకుంటుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. చిరు వ్యాపారులు జరిపే అమ్మకాలను తనిఖీ చేసే అధికారులు.. ఈ బాంబుల అక్రమ అమ్మకాలపై ఎందుకు మౌనంగా ఉన్నారో ప్రజలకు తెలియజేయాలంటున్నారు. పర్యవేక్షణ లేకుండా బాంబుల అమ్మకాలు కొనసాగించడం ఎంతవరకు సమంజసం అంటున్నారు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యల వహిస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి పెద్ద మొత్తంలో గండి పడుతున్న అధికారులు ఎందుకు మౌనం వీడడంలేదంటున్నారు. టపాసుల అక్రమ విక్రయాలపై జిల్లా కలెక్టర్లు స్పందించాలని నగర ప్రజలు కోరుతున్నారు.





# దివ్యాంగులతో దీపావళి వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన కడియం కావ్య, శ్రీహరి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని హనుమకొండ మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన మానసిక దివ్యాంగ చిన్నారులతో కలిసి గురువారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘన్ పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి దీపావళి వేడుకలు జరుపుకున్నారు. హనుమకొండ కనకదుర్గ కాలనీలోని వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. చిన్నారులకు స్వయంగా స్వీట్లు తినిపించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.






# కుసుమ సత్యనారాయణ, రుక్మిణిల సేవలు అభినందనీయం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ కలెక్టరేట్ లో ఏవో సత్యనారాయణ, ఇ సెక్షన్ సూపరింటెండెంట్ రుక్మిణి బాధ్యతాయుతంగా, నిజాయతీతో విధులు నిర్వర్తించారని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టరేట్ లో విధులు నిర్వహించిన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కుసుమ సత్యనారాయణ, ఈ-సెక్షన్ సూపరింటెండెంట్ గార్లపాటి రుక్మిణిల పదవీ విరమణ సందర్భంగా ఆత్మీయ సన్మాన సభను నిర్వహించారు. ఈ ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కలెక్టరేట్ లో కీలకమైన అడ్మినిస్ట్రేషన్ విభాగంలో సత్యనారాయణ, ఈ -సెక్షన్ లో సూపరింటెండెంట్ గా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించారని అన్నారు. కష్టపడి, నిజాయితీతో కీలక విభాగాల్లో వీరిద్దరూ విధులు నిర్వర్తించారని తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా వారి భావి జీవితంలో సంతోషంగా ఆరోగ్యంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కీలక విభాగాల్లో పని చేసిన వీరిద్దరూ ఒకేరోజు పదవీ విరమణ పొందారని, వారి సేవలు అభినందనీయమన్నారు. ఉద్యోగ విరమణ పొందిన కుసుమ సత్యనారాయణ- సరస్వతి దంపతులను, గార్లపాటి రుక్మిణి- వెంకటేశ్వరరావు దంపతులను గజమాలలు, పూలమాలలు, శాలువాలతో కలెక్టర్ ప్రావీణ్య, నవు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, మహేందర్ జి, జిల్లా అధికారులు, వారి బంధువులు, ఆత్మీయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఏవోగా సత్యనారాయణ, సెక్షన్ సూపరింటెండెంట్ గా రుక్మిణిలు అందించిన సేవలు చాలా గొప్పవన్నారు. ములుగు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత అంశాల్లో సత్యనారాయణ, రుక్మిణీలు ఎంతో అవగాహన ఉన్న అధికారులు అని పేర్కొన్నారు. సౌమ్యులుగా గుర్తింపు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేష్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్మోహన్, ట్రెస్సా రాష్ట్ర నాయకులు గనిపాక రాజ్ కుమార్, జిల్లా అధ్యక్షులు భాస్కర్, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, అధికారులు, రెవెన్యూ ఉద్యోగులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## 105వ ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బాలసముద్రంలో ఏఐటీయూసీ కార్యాలయంలో గురువారం ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి అధ్యక్షత వహించారు. జెండాను ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి జక్కు రాజ్ గౌడ్ అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31 న ఏఐటీయూసీ అవిర్భావం జరిగిందని, ఆనాడు భారతదేశానికి స్వాతంత్రం కావాలని పోరాటం నిర్వహించిన కార్మిక సంఘం ఏఐటీయూసీ అని తెలిపారు. ఆ కాలంలోనే కార్మికులకు పీఎఫ్, గ్రాట్యుటీ చట్టాలను తీసుకువచ్చిందని, నాటి నుంచి నేటి వరకు కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సహాయ కార్యదర్శిలు రామ రాజేష్ ఖన్నా, గుంటి రాజేందర్, కాజీపేట మండల కార్యదర్శి మునుగాల భిక్షపతి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు మాలోత్ శంకర్ నాయక్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పూజారి అమృతయ, పూర్ణచందర్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల రంజిత్ కుమార్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం 27వ డివిజన్ వెంకట్రామ టాకీస్ ప్రధాన కూడలిలో మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. దేశంలోని సంస్థానాలన్నీ ఒక తాటి పైకి తీసుకొచ్చిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. కుల మతాలకతీతంగా దేశ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలి జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.

## స్వదేశీ సెల్ఫీ పాయింట్




**వరంగల్ వాయిస్, వరంగల్ చౌరస్తా :** స్వదేశీ జాగరణ్ మంచ్ వారి ఆధ్వర్యంలో చిరు వ్యాపారులను, చేతి వృత్తి పని వారిని, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ నగరంలోని వ్యాపార ప్రాంతాల్లో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేశారు. నగరవాసులు దీపావళి పండుగ సందర్భంగా స్థానిక చిరు వ్యాపారుల వద్ద పూజా సామాగ్రి, మట్టి దీపం ప్రమిదలు, కిరాణా సామాను కొనుగోలు చేసి స్వీయ ఛాయాచిత్రం (సెల్ఫీ) దిగి వారి సామాజిక మాధ్యమాలలో సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ద్వారా స్వదేశీ వినియోగదారునిగా మరికొందరికి ప్రేరణగా నిలవాలని స్వదేశీ కార్యకర్తలు ఈ సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయడం జరిగింది. చౌరస్తాలో, బీట్ బజార్, స్టేషన్ రోడ్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేయబడిన సెల్ఫీ పాయింట్ దగ్గర నగరవాసులు ఉత్సాహంగా ఫొటో దిగి తమ సామాజిక మాధ్యమాల్లో తమ వివరాలను పంచుకుంటూ స్వదేశీ ఉద్యమానికి ప్రేరణగా నిలవాలని, అలాగే స్వదేశీ ఉత్పత్తులని, స్థానిక చిరు వ్యాపారులను, సాంప్రదాయ చేతివృత్తులను ప్రోత్సహించాలని ప్రాంత స్వదేశీ జాగరణ మంచ్ విచారవలయ్ ప్రముఖ్ కంది శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. స్వదేశీ జాగరణ్ మంచ్ కార్యకర్తలు ఉల్లి వెంకటేశ్వర్లు, కిషోర్, శంకర్ సా, రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## వల్లభాయ్ పటేల్ కు ఘన నివాళి



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వెంకట్రామ జంక్షన్ లో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ భారతి రమేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ భాష పాక సదానందం మాజీ ఉప ప్రధాని, మాజీ కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానం నుంచి తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి కల్పించిన గొప్ప నాయకుడని కొనియాడారు. యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎర్రం కమల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాష పాక సదానందం, సందెల లాజర్, వరయోగుల శ్రీనివాస్, మంద శ్రీనివాస్, ఎర్రం కమల్, పోలేపాక విశాల్ బాబు, కట్కూరి అన్వేష్, కొమ్ము శ్రీధర్, పోలేపాక యాకూబ్, కొమ్ము అమర్, గుల్లపల్లి రామకృష్ణ, సర్దార్ జస్వీర్ సింగ్, కొండ మీది సదానందం, కొగిల యాకూబ్, కంచర్ల వేణు, దౌడు నాగరాజ్, ఊడపల్లి రవి, శ్రీనివాస్, మహిళా నాయకులు నయీమా జహీరా పాల్గొన్నారు.

## శ్మశాన వాటిక వద్ద బోర్ ప్రారంభోత్సవం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లోని శ్మశాన వాటిక వద్ద గురువారం హ్యాండ్ పంపు (బోర్) ఫిట్టింగ్ చేశారు. ఎన్టీఆర్ నగర్ లోని శ్మశాన వాటిక వద్ద నీటి సౌకర్యం లేకపోవడంతో ఎవరైనా చనిపోతే దహన సంస్కరణల అనంతరం ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, పీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడప మహేష్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ నగర్ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ లు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నాగరాజు ఎన్టీఆర్ నగర్ శ్మశాన వాటికకు బోర్ మంజూరు చేయించారు. కాగా, శ్మశాన వాటిక వద్ద నీరు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బోరు వేయించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు గ్రామ ప్రజలు తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పిట్ట నగేష్, కోశాధికారి ఆర్మూర్ కుమార్, అభివృద్ధి కమిటీ సలహాదారు కొత్తపెల్లి యాదగిరి, స్థానిక కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొల్లం రవి, ఓర్సు అంజయ్య, కాంగ్రెస్ నాయకులు బుర్ర కుమార్, యూత్ నాయకుడు కొమ్ము శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ రాజు



**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, 31వ డివిజన్ న్యూ శాయంపేట ప్రజలకు, జీడబ్ల్యూఎంసీ ఉన్నతాధికారులకు, మీడియా మిత్రులకు పోలీసు ఉన్నతాధికారులకు, శ్రేయోభిలాషులకు 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మామిండ్ల రాజు మాట్లాడుతూ దీపావళి వేళా మీరు వెలిగించే దీపాలు మీ ఇంట నిత్యం వెలుగుతూ అష్టైశ్వర్యాలను సిద్ధింపజేయాలని కోరారు.

## చిరు వ్యాపారి హల్ చల్..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎస్ఐ వేధిస్తున్నాడంటూ పోలీస్ స్టేషన్ లోనే ఒంటిపై పెట్రోల్ పోసుకుని చిరు వ్యాపారి ఆత్మహత్యయత్నం చేశారు. వరంగల్‌లోని మట్టేవాడ పోలీస్ స్టేషన్ లో అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఆటో నగర్ లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహిస్తున్న చిరు వ్యాపారి శ్రీధర్‌ను గత నెల రోజుల నుంచి ఎస్ఐ విఠల్ వేధిస్తున్నాడంటూ ఒంటిపై పెట్రోల్ పోసుకుని పోలీస్ స్టేషన్ లో ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించాడు. పెట్రోల్ బాటిల్ ను అక్కడి పోలీస్ సిబ్బంది లాక్కొని ప్రథమ చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. తాను చనిపోతే దానికి కారణం ఎస్ఐ అంటూ శ్రీధర్ ఆరోపిస్తున్నారు.

## బాధిత కుటుంబానికి నాగుర్ల పరామర్శ



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని నర్సక్క పల్లి గ్రామానికి చెందిన కొడపాక ఐలయ్య ఇటీవల మృతి చెందగా తెలంగాణ రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు గురువారం ఐలయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తదనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ధర్మా రావు, నాగూర్ల సంతోష్, వరికెల కిషన్ రావు, వరికెల దేవా రావు, తాళ్లపల్లి రమేష్, మోత్యాల దేవేందర్, మోటే మోహన్ రావు, కోడపాక స్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ ఆదర్శనీయురాలు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ** : వరంగల్ కాశిబుగ్గ సెంటర్ లో ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా వరంగల్ గ్రేటర్ మాజీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అలాగే, వెంకటరమణ జంక్షన్ లో స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్, కుమ్మర్ శేఖర్, కూచన రవీందర్, సోలా విజయ్ తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉక్కు మహిళ ఇందిరా గాంధీ



**వరంగల్ వాయిస్, కొత్తవాడ** : ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా కొత్తవాడలోని 80 ఫీట్ల రోడ్డులో 23వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్, టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు నేత ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిప్ప వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గరీబీ హఠావో నినాదంతో దేశంలోని పేదలకు ఉచితంగా భూములు పంపిణీ చేయడం, ఇందిరమ్మ ఇండ్లస్థలాలు పంపిణీ చేయడం జరిగిందని కొనియాడారు. ఉక్కు మహిళగా పేరు గాంచిన ఇందిరా గాంధీ అనేక సంస్కరణలు అమలు చేసి దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు దామెర రాజ్ కమల్, మాజీ కార్పొరేటర్ దామెర సర్వేశ్, సందేల దామోదర్, కోక్కుల సతీష్, బోల్లు సతీశ్, ఎస్ కే.హైదర్, ఎండీ. హమీద్, నంబి మురళీ, దేవర రాము, మానగాని గోవింద్, అడేపు రవి, పిట్ట రాములు, గుత్తికొండ తిరుపతి, పొన్నాల రాజేందర్, కొక్కుల రవి, జంపాల వేణుగోపాల్ పాల్గొన్నారు.

### పరకాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



**వరంగల్ వాయిస్, పరకాల** : హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం పరకాల పట్టణంలో గురువారం దేశమాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి, భారతదేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదరిక నిర్మూలనకు కృషి చేసిన నాయకురాలు ఇందిరా గాంధీ అని కొనియాడారు. స్వతంత్ర భారత దేశంలో రాజరిక పరిపాలనను అన్నింటిని భారత యూనియన్ లో చేర్చిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ దని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని, సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాలగోనాథ్, ఎక్స్ ఎంపీపీ రామ్మూర్తి, బొచ్చు చందర్, మడికొండ సంపత్, మంద నాగరాజు, చందుపట్ల రాఘవరెడ్డి, ఒంటేరు శ్రవణ్, బొచ్చు బాబు, పసుల భద్రయ్య, లక్కం వసంతా శంకర్, పసుల నాగరాజు, ఎండీ షఫీ, ఎండీ అశ్రీఫ్, మంద శ్యామ్, గుట్ట రమేష్, బొచ్చు భాస్కర్, గడ్డం శివ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ సేవలు మరువలేనివి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, శాయంపేట/ రేగొండ** : పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి, ప్రపంచ దేశాల అగ్రనాయకుల మన్ననలు పొందిన ఉక్కుమహిళ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 40వ వర్ధంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర పాల్గొని ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే రేగొండ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. ముందుగా రేగొండలో పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారి పక్కన ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, అధికార ప్రతినిధి చిందం రవి, ఏఎంసీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, చల్లా చక్రపాణి, దుబాసి కృష్ణమూర్తి, మారపల్లి కటయ్య, మారెపల్లి రాజేందర్, వరదరాజు, మోత్కూరి భాస్కర్, భాషని శాంతా రవి, బాసని ప్రకాష్, భాషని చంద్రమౌళి, చిరంజీవి, వలపదాసు రాము, గజ్జి ఐలయ్య, భగీరవి, పంచగిరి నరసయ్య, మామిడిపల్లి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రేగొండ మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, రేగొండ మాజీ ఎంపీపీ పున్నం రవి లక్ష్మి, భూపాల్ పల్లి జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కిష్టయ్య, డైరెక్టర్ బొమ్మ కంటి రవి, భూపాల్ పల్లి జిల్లా ఉపాధ్యక్షుడు సూరం వీరేందర్, భూపాల్ పల్లి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మోడం ఉమేష్ గౌడ్, రేగొండ మాజీ ఎంపీటీసీ మైసా సుమలత భిక్షపతి, మాజీ ఎంపీటీసీ పట్టెం శంకర్, పోచంపల్లి ఎంపీటీసీ కేసిరెడ్డి ప్రతాపరెడ్డి, ఉమ్మడి మండల బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జోరు సుదర్శన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వైనాల ప్రభాకర్, శ్రీ బుగులోని వెంకటేశ్వర ఆలయ చైర్మన్ రోంటాల వెంకటస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్, ఓబీసీ మండల్ సెల్ అధ్యక్షుడు అధ్యక్షుడు పొనుగోటి వీరబ్రహ్మం, జిల్లా నాయకుడు గంగుల రమణారెడ్డి, జగ్గయ్యపేట మాజీ సర్పంచ్ పాత పెల్లి సంతోష్, ఉప సర్పంచ్ రాజు, మాజీ ఎంపీటీసీ దుగ్యాల సునీత రాజేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మటికే సంతోష్, సీనియర్ నాయకుడు గంజి రజనీకాంత్, జూపాక రమేష్, జగ్గయ్యపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు లెంకల పల్లి రవి, యూత్ నాయకులు పున్నం ప్రవీణ్, ముదురుకుల్ల తరుణ్, అచ్చ దేవేందర్, ఉమ్మడి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సందెల మధుకర్, సందెల రాంబాబు, రవీందర్, అశోక్ ,మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వావిలాల రమేష్, పీఏసీఎస్ డైరెక్టర్ చల్ల గురుగుల సుదర్శన్, కాంగ్రెస్ నాయకుడు పత్తి తిరుపతి, సుల్తాన్ పూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కానుగుల తిరుపతి, తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వారి సేవలు మరువలేనివి

- ఇందిరా గాంధీ, వల్లభాయ్ పటేల్ కి ఘన నివాళులు
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, ప్రముఖులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ** : భారత దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి, మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా హనుమకొండలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్.నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్ రావు తదితరులు ఇందిరా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళా శక్తికి మార్గదర్శిగా నిలిచిన మహోన్నత నాయకురాలు ఇందిరా గాంధీ అని కొనియాడారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి ఎన్నో చట్టాలను తెచ్చిన మహా నేత ఇందిరా గాంధీ అన్నారు. వారి వర్ధంతి సందర్భంగా ఈ రోజు దేశ వ్యాప్తంగా వారి సేవలను, ఆ కుటుంబం చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారన్నారు. ఇందిరాగాంధీ మొదటిసారి బ్యాంకులను జాతీయం చేయడంతోపాటు పేదలందరికీ భూ పంపిణీ చేసి అనేక సంస్కరణలు ప్రవేశ పెట్టారన్నారు. గరీబీ హటావో అనే నినాదంతో దేశప్రజలని ఉత్తేజపరిచారని గుర్తు చేశారు. పేదరికాన్ని నిర్మూలించడానికి ఇరవై సూత్రాల పథకాన్ని రూపొందించించారని, పేదలకు భూ పంపిణీ, రాజభరణాల రద్దు చేసింది లాంటి విప్లవాత్మక సంస్కరణలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



**రాజకీయ చతురుడు..**

సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం దేశంలో ఏర్పడిన నిశ్చితిని, అనైక్యతను తన చతురతతో సర్దార్ వల్లభ భాయ్ పటేల్ పరిష్కరించారని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. దేశవిభజన అనంతరం అనేక ప్రాంతాల్లో జరిగిన అల్లర్లను చాకచక్యంతో అణచివేశాడన్నారు. తాను ప్రముఖ స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషి చేసి సఫలుడై ప్రముఖుడిగా పేరుపొందారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, సీనియర్ నాయకులు ఎంపీ ఆనంద్, మండల సమ్మయ్య, నల్ల సత్యనారాయణ, తౌటం రవీందర్, సయ్యద్ అజ్గర్, మహిళా నాయకులు బంక సరళ, సమత, తాళ్ళపల్లి మేరీ, అనిత, డివిజన్ అద్యక్షులు మహమ్మద్ జాఫర్, బంక సతీష్ యాదవ్, ఎస్.కుమార్ యాదవ్, తాళ్ళపల్లి సుధాకర్, పల్లె బుచ్చి రెడ్డి, అన్నేశ్వరపు సురేందర్, సయ్యద్ అఫ్సర్, సయ్యద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

5
WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
గురువారం, అక్టోబర్ 31, 2024

## ఏకశిల ప్రైమ్ లో దీపావళి వేడుకలు



**వరంగల్ వాయిస్, దామెర :** దామెరలోని ఏకశిల ప్రైమ్ పాఠశాలలో దీపావళి వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి విద్యార్థులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏకశిలా విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి మాట్లాడుతూ దీపావళి పండుగ విశిష్టతను తెలియజేశారు పర్యావరణానికి ముప్పు కలగకుండా సాంప్రదాయబద్ధంగా పండుగ జరుపుకోవాలని తెలియజేశారు.

## సెల్ టవర్ నిర్మించొద్దు



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** మండల కేంద్రంలోని 2, 3 వార్డులకు చెందిన ప్రజలు టవర్ నిర్మాణం చేపట్టే స్థలం వద్ద ఆందోళనకు దిగారు. టవర్ నిర్మాణంతో రోగాలు వస్తాయని, ప్రజలు నివసించడానికి ఇబ్బందులు పడతారని గత కొద్ది నెలల క్రితం స్థానిక ఆఫీసర్లకు, కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని స్థానికులు చెప్పుకొచ్చారు. అయినా భూ యజమాని టవర్ నిర్మించేందుకు రాజకీయ పలుకుబడితో స్థానికులను ఇబ్బంది పెడుతున్నాడని, వెంటనే టవర్ నిర్మాణాన్ని రద్దుచేసి న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు. ఈ టవర్ నిర్మాణం నిలిపివేయకపోతే పండుగ తర్వాత పెద్ద ఎత్తున దీక్షకు పూనుకుంటామని, వేలాది మంది పిల్లలు చదువుకునే హాస్టల్ దగ్గర ఈ టవర్ నిర్మాణం ఎట్లా నిర్ధారిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

## సత్తా చాటిన విద్యార్థిని జి.వైష్ణవి



**వరంగల్ వాయిస్, దామెర :** జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-17 కబడ్డీ బాలికల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామెరకు చెందిన విద్యార్థిని జి.వైష్ణవి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్ తెలిపారు. నవంబర్ 3, 4, 5 తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు వైష్ణవి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా దామెర మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఎల్.రాజేష్ కుమార్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వైష్ణవిని, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందం, ఫిజికల్ డైరెక్టర్ దేవేందర్ లను అభినందించారు. కృషి, పట్టుదల, ఏకాగ్రతతో క్రీడల్లో పాల్గొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నిత్యం ప్రాక్టీస్ అనేది తప్పనిసరిగా చేయాలని, అప్పుడు మాత్రమే క్రీడా ఫలాలు అందుకోగలమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవేందర్, ఉపాధ్యాయులు నవీన్, శ్రీలత, రుక్మిణీదేవి, రమేష్ రెడ్డి, ఉమామహేశ్వర్, సుజన, శుద్ధక్షణ దేవి, మాధవి,వెంకట్ రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### దామెర ఎస్సై అశోక్



**వరంగల్ వాయిస్, దామెర:** ప్రజలందరికు దీపావళి పండుగ సందర్భంగా ఎస్సై అశోక్ శుభాకాంక్షలను తెలిపారు. ఈ సంవత్సర కాలంలో ప్రజలందరూ వారి కుటుంబ సభ్యులతో నిండు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని, అహంకారం, స్వార్థం, అసూయలతో కూడిన చీకట్లను పారద్రోలి మంచి దీపం వెలిగించి పది మందికి వెలుతురును ఇవ్వాలన్నారు. పిల్లలు బాణాసంచాలు కాల్చేటప్పుడు కుటుంబ పెద్దలు దగ్గర ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అందరు సహకరించాలన్నారు. ఎల్ల పుడు ప్రజలు, పోలీస్ సిబ్బంది స్నేహపూర్వకంగా, సోదరభావంతో మెలగాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## నేపాలి టిబెటన్లకు ఎల్లవేళలా అండగా ఉంటా



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండలోని అశోక్ హోటల్ ఎదురుగా పాత మునిసిపాలిటీ గ్రౌండ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన నేపాలి టిబెటన్ స్వెటర్ మార్కెట్ ఎగ్జిబిషన్ ను టిబెటన్ ఫులెన్ స్వెటర్ మార్కెట్ అసోసియేషన్ హనుమకొండ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆహ్వానం మేరకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని, వారి సంప్రదాయ పద్ధతిలో పూజ కార్యక్రమం నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి ఎగ్జిబిషన్ ను గురువారం ఎమ్మెల్యే నాయిని ప్రారంభించారు. ప్రతి ఏటా శీతకాలం ప్రారంభ దశ నుండి మార్చి వరకు హనుమకొండ నగర ప్రజలకు నేపాల్ టిబెటన్ వారు నాణ్యమైన అన్ని రకాల చిన్న వారి నుంచి పెద్దలకు ఉపయోగ పడే ఉలెన్ తో తయారు చేసిన వివిధ రకాల దుస్తులను అతి తక్కువ ధరలకు అందించడం పట్ల ఎమ్మెల్యే వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ టిబెటన్ రిఫ్యూజ్ హనుమకొండ వారికి ఎల్లవేళలా ఏ సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానన్నారు. పేదలైన నేపాలి టిబెటన్ శరణార్థులకు ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం టిబెటన్ యజమానుల అసోసియేషన్ అధ్యక్షులు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో యన్ఆర్ఐ పింగలి భగవాన్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు టి మనోహర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## చీకటిని పారద్రోలే దీపావళి

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దీపావళి పండుగను పురస్కరించుకొని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ జిల్లా, పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారద్రోలే వెలుగుల పండుగగా దీపావళికి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్యమున్నదని ఎమ్మెల్యే అన్నారు. జీవానికి సంకేతమైన అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించి నూతనోత్తేజంతో ముందడుగు వేసేలా ప్రేరణనిస్తాయని తెలిపారు. మనలో అంతర్జ్యోతి వెలిగినప్పుడే జీవితం పట్ల స్పష్టత ఏర్పడి ప్రతి రోజు పండుగలా ఆవిష్కృతమవుతుందన్నారు. మనం పయనించే తెలంగాణ పునర్నిర్మాణ ప్రక్రియలో అడుగడుగునా అడ్డుపడే నరకాసురుల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే నాయిని సూచించారు. ప్రజల సంక్షేమాన్ని కోరి ప్రజా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పటాకులు కాలుస్తూ దీపావళి పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే ప్రజలకు పిలుపునిచ్చారు. లక్ష్మీదేవి కృపాకటాక్షాలు తెలంగాణ ప్రజలపై ఉండాలనీ, ప్రతి ఇల్లు సకల శుభాలు, సిరి సంపదలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన కొత్తపల్లి రాకేష్ తల్లి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మృతురాలి కుటుంబాన్ని పరావvమర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## ఐఎంఏ వరంగల్ కు అవార్డు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్ కాన్ఫరెన్స్ హైదరాబాదులోని కోఠి జరిగింది. ఈ అవార్డు ఫంక్షన్ లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ వారికి ఓవరాల్ ఛాంపియన్ అవార్డు వచ్చింది. ఐఎంఏ వరంగల్ ప్రెసిడెంట్ డాక్టర్ అన్వర్ మహమూద్, సెక్రెటరీ డాక్టర్ బింగి శ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ దిడ్డి శ్రావణ్ కుమార్ లకు నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ దిలీప్ బానుసాలి అమెరికన్ ఫిజీషియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ కత్తుల సతీష్, డాక్టర్ రవీందర్, ఐఎంఏ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ కాళీ ప్రసాద్, డాక్టర్ విజయ చందర్ రెడ్డి, డాక్టర్ బందెల మోహన్ రావు అవార్డు అందజేశారు.

## రేపు ఆయుష్య హోమం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఎస్ జీవీఎస్ దత్త జ్ఞాన బోధ సభ, వరంగల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ములుగు రోడ్డులోని దత్త పీఠంలో ఉదయం 10.30 గంటలకు నవగ్రహ, నక్షత్ర, ఆయుష్య హోమం నిర్వహిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వైవీ వామన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రహ దోషాలు, గ్రహ పీడలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఈ హోమం చేసుకోవడం వల్ల అన్ని పీడల నుంచి నివృత్తి అవుతుందని శ్రీ స్వామీజీ అనుగ్రహం లభిస్తుందన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామీజీ వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఇతర వివరాలకు సెల్ 93 4745 3013 లో సంప్రదించాలన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, దామెర :** మండల కేంద్రంలోని సింగరాజుపల్లి గ్రామ ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి హరిశ్చంద్రనాయక్ తండా వయా సింగరాజుపల్లి వరకు ఎస్టీ, ఎస్టీఎఫ్ నిధుల నుంచి రూ. 3 కోట్ల 4లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం మూలాన వెనుకకు నెట్టబడిన గ్రామాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గుర్తించి ప్రజలకు రోడ్డు రవాణా సౌకర్యాలు మెరుగుపరచడం కోసం కృషి చేస్తుందన్నారు. రహదారులు బాగుంటేనే గ్రామ అభివృద్ధి సాధ్యమని, ప్రతి గ్రామానికి రహదారులు ఏర్పాటు చేయుటకు కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు, రవాణా సౌకర్యం కల్పించేలా కృషి చేస్తానని, గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అనంతరం ల్యాదళ్ల గ్రామ సమీపంలోని శివాలయాన్ని ఎమ్మెల్యే సందర్శించి, శివాలయాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# ఉద్యమకారుల గర్జన విజయవంతం చేయండి

**తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర కన్వీనర్ కుమారస్వామి**




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలనే డిమాండ్ తో నవంబర్ 3 న హనుమకొండ జిల్లా కేంద్రం పబ్లిక్ గార్డెన్ లోని వేణుమాధవ్ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర కన్వీనర్ గోధుమల కుమారస్వామి పిలుపునిచ్చారు. హనుమకొండ ప్రెస్ క్లబ్ లో గురువారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన గోడ పత్రికలను విడుదల చేసి మాట్లాడారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల పేరుతో ఆంధ్ర ప్రాంతాన్ని తెలంగాణలో కలిపిన నాటి నుంచి 2014 లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించేవరకు తెలంగాణ ప్రాంతంలో జరిగిన దోపిడీ, అణచివేతలపై పోరాటం చేసిన ఉద్యమకారులను, వారి కుటుంబాలను గుర్తించి అన్ని విధాల న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గడిచిన ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఉద్యమకారులకు అన్ని విధాల సహాయం అందించాలన్నారు. ఉద్యమకారులను గుర్తించేందుకు స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన కమిటీని నియమించాలని, వారికి 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఉద్యమకాలంలో నష్టపోయిన వారిని గుర్తించి వారికి ఉద్యోగాలు ఇవ్వాలని, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ లాంటి సంస్థలను స్థాపించి తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, యూనియన్ లను పురరుద్ధరించాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా తొలగించిన 469 మంది ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని, తెలంగాణ ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలనే తదితర డిమాండ్లతో జరుగు ఉద్యమకారుల గర్జన సభకు తెలంగాణ నలుమూలల నుంచి ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల జాక్ రాష్ట్ర కన్వీనర్ అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యమకారుల పోరాటాలు, వారి ప్రాణ త్యాగాలు లేకుంటే తెలాంగాణ సాధ్యమయ్యేది కాదన్నారు. అలాంటి త్యాగధనులను తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని, ఎన్నికల హామీల్లో చెప్పినట్లుగా ఉద్యమకారులను గుర్తించి వారికి ఇంటి స్థలాలతో పాటు విద్య, ఉద్యోగ, వైద్య సహాయం అందించాలని కోరారు. ఈ గర్జన సభకు టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ తదితర ప్రముఖులు హాజరు కానున్నట్లు తెలిపారు. తెలంగాణ సాధించుకున్న ఉద్యమకారులు తెలంగాణ ఆకాంక్షలు సాధించుకునే పోరాటంలో కూడా ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల వేదిక వరంగల్ జిల్లా కన్వీనర్ కోంద్ర నర్సింగరావు, బీఎల్ఎఫ్ జిల్లా నాయకులు ఇతమ్ నగేష్, ఆర్టీసీ నాయకులు రవీందర్, తెలంగాణ సాంస్కృతిక విభాగం నాయకులు బుల్లెట్ వెంకన్న, గడ్డం శరత్, బీసీ కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సోమిడి అంజన్ రావు, మాజీ కార్పొరేటర్ నయీం, తెలంగాణ ఆకాంక్షల వేదిక నాయకులు అఫ్జద్ బేగ్, నవరత్న ఆనంద్, దుర్గదాస్, దార సూరి, మొషిన్, ఏస్ కె బాబు, గోపనబోయిన రాజు, రుద్రోజు నవీన్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.




# బాధిత కుటుంబాలకు ఎంపీ రవిచంద్ర పరామర్శ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించారు. ముందుగా వరంగల్ పెరికవాడలోని మాజీ డిప్యూటీ మేయర్ ఎంబాడీ రవీందర్ నివాసానికి తన సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్, వేం రామచంద్రారెడ్డిలతో కలిసి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు, రవీందర్ కుమారులు అమరేందర్, హరిశేషు, వారి కుటుంబ సభ్యులను ఎంపీ వద్దిరాజు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ రవిచంద్ర సన్నిహితులు మండిబజార్ లోని ఖుర్షీద్ హోటల్ మాతృమూర్తి వహీదా బేగం ఈనెల 23న మృతి చెందారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు ఎల్బీనగర్ లోని వారి నివాసానికి వెళ్లి ఆమె కుమారులు ఖుర్షీద్, జావీద్, నవీద్, ముఫీద్, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపిక

**రామప్ప కళాశాల విద్యార్థుల ప్రతిభ**





**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హన్మకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన 68వ ఎస్ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఉమ్మడి జిల్లా స్థాయి స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో రామప్ప జూనియర్ కాలేజ్ లో మొదటి సంవత్సరం విద్యార్థులు ఐశ్వర్య, అక్షిత్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచి నవంబర్ 3 వ తేదీన మహబూబ్ నగర్ జిల్లాలో జరుగనున్న 68వ తెలంగాణ రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ చాంపియన్ షిప్ అండర్19 బాల బాలికల విభాగంలో పాల్గొనేందుకు ఎంపికయ్యారని కళాశాల డైరెక్టర్ ఐలి కర్ణాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కర్ణాకర్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమానమైన ప్రోత్సాహానిస్తూ విద్యార్థులు క్రీడల్లో ఇంతగా రాణిస్తున్నందుకు కారణమైన రామప్ప ఫిజికల్ కోచ్ కమల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల కో ఆర్డినేటర్ వినోద్, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, జోనల్ మేనేజర్ పూర్ణచందర్, అడ్మిన్ ఆఫీసర్ సతీష్ కుమార్, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

# కొద్దిమంది చేతుల్లోనే దేశ సంపద

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్**




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) -105 వ ఆవిర్భావ వేడుకలను గురువారం వరంగల్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కార్యాలయంలో జెండా ఎగురవేసి కేకు కట్ చేశారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాషుమియా మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి కార్మిక సంఘంగా ఏర్పడి కార్మిక వర్గానికి అనేక హక్కులు సాధించి పెట్టిన చరిత్ర ఏఐటీయూసీదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ దండు లక్ష్మణ్, జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎండి కాఖాం, దామెర కృష్ణ, సంఘి ఎలేందర్, గుండె బద్రి, ఎండి యాకుబ్, జాన్ పాల్, ఏకాంబరా చారి, రాజేందర్ శరత్, వెంకటాద్రి, సింగారపు విక్టోరియా, సురాసి రాజు, ముకుందం, నాగవెల్లి శంకర్, కలకోట రాజు, సక్కుబాయి, సంధ్య, రాజేంద్రప్రసాద్, మధు, బక్కయ్య, గిరి, శ్రీశైలం, రవీందర్, సుమతి, దేవి, లక్ష్మి, ఎలిషా తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని నూతనంగా పదవీ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వరంగల్, హనుమకొండ డీఎంహెచ్ఓలు హామీ ఇచ్చారు. గురువారం వరంగల్ జిల్లా డీఎంహెచ్ఓగా బాధ్యతలు చేపట్టిన డా.బి.సాంబశివరావు, హనుమకొండ జిల్లా డీఎంహెచ్ఓగా బాధ్యతలు తీసుకున్న డా.అప్పయ్యలను ఐఎన్ టీయూసీ, తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాలతో, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి టీజీపీఏ రాష్ట్ర అధ్యక్షులు, ఐఎన్టీయూసీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ బత్తిని సుదర్శన్ గౌడ్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంద కట్ల శరత్ బాబు, వరంగల్ జిల్లా ఐఎన్టీయూసీ నాయకులు గుగులోత్ వీరేందర్ నాయక్, రాజ్ కుమార్, ప్రకాష్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ప్రేమ్ సాగర్, సతీష్, అవినాష్, సుధాకర్ రెడ్డి, అనిశెట్టి రమేష్, శ్రీకాంత్, శ్రీనివాస్, సాగర్, విజయ్, రాజయ్య, విప్లవ్ కుమార్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇద్దరు డీఎంహెచ్ఓలు మాట్లాడుచూ రెండు జిల్లా ల వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సమస్యలు మా దృష్టికి తీసుకుని వస్తే తప్ప కుండా పరిష్కారం చేస్తామన్నారు. అలాగే మీరందరు రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల అమలులో నిరంతరం కష్ట పడి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని కోరారు.

# చైతన్యదీప్తిని వెలిగించిన ఆళ్వారుస్వామి



## కొనియాడిన మంత్రి కొండా సురేఖ

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజాక్షేత్రంలో పోరు విత్తనాలు జల్లి ఉద్యమాలను ఉరకలెత్తించిన చైతన్యదీప్తి, పోరాటస్ఫూర్తి వట్టికోట ఆళ్వారుస్వామి అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ అన్నారు. నవంబర్ 1న వట్టికోట ఆళ్వారుస్వామి జయంతిని పురస్కరించుకుని తెలంగాణ సమాజానికి వారు అందించిన సేవలను మంత్రి సురేఖ స్మరించుకున్నారు. కలాన్ని ఖడ్గంగా ప్రయోగించి, అక్షరాలను పదునెక్కించి అణచివేతను, వివక్షను ఎదిరించి నిలిచిన ధీశాలి వట్టికోట అని మంత్రి పేర్కొన్నారు. నిజాం వ్యతిరేక పోరాటం, గ్రంథాలయోద్యమం మొదలు స్వాతంత్రయోద్యమం వరకు వట్టికోట ప్రతి పోరాటంలోనూ అద్వితీయమైన పాత్ర పోషించారని మంత్రి పేర్కొన్నారు. సమాజ హితం కోసం రచయితగా, పాత్రికేయుడిగా, పౌరహక్కుల నేతగా, గ్రంథాలయోద్యమాల నాయకుడిగా తన జీవిత సర్వస్వాన్ని అర్పించిన ధన్యజీవి ఆళ్వారుస్వామి అని మంత్రి సురేఖ కీర్తించారు. కార్మికుడిగా జీవితం ప్రారంభించిన ఆయన ప్రజల మనిషిగా చరిత్రలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారన్నారు. వట్టికోట ఆళ్వారుస్వామి నేటి యువతరానికి స్ఫూర్తిదాయకుడని మంత్రి సురేఖ అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వట్టికోట బాటలో పయనిస్తూ, ప్రజల ఆకాంక్షలను గుర్తించి ఆ దిశగా నిబద్ధతతో పని చేస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

### ఇందిరా గాంధీకి ఘన నివాళులు..

నేడు భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి, రాష్ట్రీయ్ సంకల్ప్ దివస్ సందర్భంగా మంత్రి సురేఖ ఇందిరా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. దేశ ప్రధానిగా ఇందిరాగాంధీ అందించిన సేవలను స్మరించుకున్నారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన తనలాంటి వారికి ఆమె అడుగుజాడలే అనుసరణీయమని మంత్రి పేర్కొన్నారు.














# ఇందిరా గాంధీ ఘన నివాళులు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** భారత దేశ తొలి మహిళా ప్రధాని, భారత రత్న స్వర్గీయ ఇందిరగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం ఉక్కు మహిళకు ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో 23 వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మంత్రి కమలాకర్ నేత, దొంతుల రాజేష్ నేత, చేనేత మహిళా సంఘం నాయకురాలు ఎలే మంజూల, కస్తూరి రాకేష్, కళ్ళేపెల్లి రాజ సమ్మయ్య, తాటి సంపత్, మేర్గు ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడారు.





















# ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

## పోలీసులతో ప్రతిజ్ఞ చేయించిన సీపీ అంబర్ కిశోర్ ఝా





**వరంగల్ వాయిస్, క్రైం :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో గురువారం జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పరిపాలన భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా ముందుగా సర్దార్ వల్లబాయి పటేల్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో దేశంలో ఐక్యమత్యాన్ని, దేశ సమగ్రత కాపాడుతామంటూ అదనపు డీసీపీ రవి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశంలోని సంస్థానాలన్నీ ఒక తాటిపై తీసుకువచ్చి అఖండ భారతదేశంగా మార్చడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలకంగా వ్యవహరించారని కొనియాడారు. వారి ఆశయాలకు తగినట్లుగా దేశ ప్రజలు కుల, మతాలకు అతీతంగా ఉంటూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. తోటి వారితో స్నేహపూర్వకంగా, సోదరభావంతో మెలిగితే శాంతిభద్రతల సమస్యలు తలెత్తవన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రవీందర్, అదనపు డీసీపీలు రవి, సంజీవ్, సురేష్ కుమార్ తో పాటు ఏసీపీలు, ఇన్ స్పెక్టర్లు, ఆర్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.









- విరమణ ఉద్యోగానికి మాత్రమే.. సేవకు కాదు
- కుసుమ సత్యనారాయణ ఆదర్శప్రాయుడు
- సమాజ సేవలో ఇక తరించాలి

# వీడ్కోలు.. అదుర్స్

**వరంగల్ వాయిస్, హన్మకొండ :** ఉద్యోగ విరమణ చేస్తున్న పోస్టుకే కానీ, మనం చేసే పనికి, సేవలకు కాదు.. రిటైర్ మెంట్ తర్వాత కూడా సమాజ హితం కోసం మన వంతు పాత్ర పోషించవచ్చు. మన అనుభవ సారాన్ని భవిష్యత్తు తరాల కోసం వెచ్చిస్తూ మిగిలిన జీవితాన్ని అర్ధవంతంగా మార్చుకోవచ్చు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అనేది తప్పనిసరి. ఉద్యోగ జీవితంలో చేసిన పనులే అతడి వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తాయి. మంచి ఉద్యోగిగా విరమణ పొందడం గొప్ప విషయం. ఒక ఉద్యోగి తన విధులను అంత:కరణ శుద్ధితో నిర్వహిస్తూ ఉన్నతాధికారులు, సహోద్యోగుల, కింది స్థాయి ఉద్యోగుల మన్ననలు, ప్రశంసలు, అభినందనలు పొందటం మాములు విషయం కాదు. అలాంటి విశిష్ట వ్యక్తుల్లో ఏఓ కుసుమ సత్యనారాయణ నిలుస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. మంచితనం, వృత్తి పట్ల అంకితభావం, సమాజానికి, ప్రజలకు మంచి చేయాలనే భావన మెండుగా ఉన్న కుసుమ సత్యనారాయణ శేష జీవితం కూడా దేదీప్యమానంగా కొనసాగాలని ఆహ్వానితులంతా ఆకాంక్షించారు.

## ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

హనుమకొండ కలెక్టరేట్ అడ్మిస్ట్రేటివ్ ఆఫీసర్ కుసుమ సత్యనారాయణ ఉద్యోగ విరమణ కార్యక్రమం బుధవారం ఉల్లాసంగా.. ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ పి.ప్రావీణ్య కుసుమ సత్యనారాయణ సేవలను కొనియాడారు.



ప్రభుత్వ ఉద్యోగిగా ఆయన ప్రత్యేక ముద్ర వేశారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. రెవెన్యూ శాఖలో మూడున్నర దశాబ్దాలు పని చేసి.. ఏ హోదాలో ఉన్నా పనికే మొదటి ప్రాధాన్యతనిచ్చిన హనుమకొండ కలెక్టరేట్ అడ్మిస్ట్రేటివ్ ఆఫీసర్ కుసుమ సత్యనారాయణ ప్రతి ఉద్యోగికి ఆదర్శప్రాయుడన్నారు.

## సామాజిక సేవలో కొనసాగాలి..

నిరంతరం ప్రజల పక్షాన నిలబడటంతో పాటు, కొత్త ఉత్సాహంతో పనిచేసిన ఆయన ఎందరికో స్ఫూర్తి ప్రదాత. తన కుటుంబాన్ని సరస్వతీ నిలయంగా మార్చి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు. తన ఉద్యోగ ప్రస్థానంలో టైపిస్ట్ నుంచి.. కలెక్టరేట్ ఏవో స్థాయి వరకు సమర్ధవంతంగా సేవలు అందించారు. తహసీల్దారుగా, కలెక్టరేట్ ఏవోగా ఆయన పరిధిలో ఏ పని కూడా పెండింగ్ లో లేకుండా సాఫీగా పూర్తి చేశారు. ఉద్యోగపరంగా విధులు నిర్వహిస్తూనే.. సమాజ హితం కోసం సేవలందించడంలో ముందున్నారు. ఏ ఒక్కరి మనసు నొప్పించకుండా అందరితో కలిసి మెలసి ఉండే వ్యక్తిత్వం ఆయనది. ఉద్యోగానికి మాత్రమే విరమణ ఉంటుందని సేవకు కాదని, భవిష్యత్తులో సామాజిక సేవలో కొనసాగాలని ఆయన ఉద్యోగ విరమణ సభకు హాజరైన ప్రతి ఒక్కరూ ఆకాంక్షించారు.

కన్నుల పండువగా జరిగిన కుసుమ సత్యనారాయణ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం పరకాల తహసీల్దార్ ఏవీ భాస్కర్ పర్యవేక్షణలో జరిగింది. అనంతరం కుసుమ సత్యనారాయణ–సరస్వతి దంపతులను కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ జేసీలు వెంకట్ రెడ్డి, మహేందర్ జీ, ఆర్డీఓలు రాంమ్మూర్తి, కన్నం నారాయణ, తహసీల్దారులు పీఎస్ ఫణికుమార్, జి.రాజ్ కుమార్, డీటీ శ్యామ్ సహ ఉద్యోగులు, శాలువా, గజమాల, బోకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, డీటీఓ శ్రీనివాస్ కుమార్, పూర్వ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, టీయూపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు, టీజీవో అధ్యక్షుడు ఏ.జగన్మోహన్ రావు, టీఎన్ జీవీఏ అధ్యక్షుడు బింగి సురేష్ తో పాటు టీఎన్జీఓ అధ్యక్షుడు ఆకుల రాజేందర్, ఉద్యోగ సంఘాల నేతలు జి.రాజ్ కుమార్, కొడెం రవి ప్రకాష్, డి.మురళీధర్ రెడ్డి, డాక్టర్ ప్రవీణ్ కుమార్, బైరి సోమయ్య, కొండ బత్తుల రాజమౌళి, మార్గం కుమారస్వామి, విశ్వ నారాయణ, మార్గం ధర్మదేవ్, దేవులపల్లి సాయిరాజ్, గుర్రం రాజమౌళి, రంజిత్, గోసికొండ సుధాకర్, విజయలక్ష్మి, సూర్యనారాయణ, చిప్ప వెంకటేశ్వర్లు, బేతి అశోక్, కుసుమ కిరణ్ తదితరులు హాజరయ్యారు. పలువురు తహసీల్దారులు, డీటీలు, ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బంది కుసుమ సత్యనారాయణ సేవలను కొనియాడారు.






















# ఉల్లాసంగా..ఉత్సాహంగా

- కన్నుల పండువగా నరకాసుర వధ
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- అలచించిన బాణసంచా విన్యాసాలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ నగరంలోని ఉర్సు గుట్ట కుడా మైదానంలో బుధవారం రాత్రి నిర్వహించిన నరకాసుర వధ కార్యక్రమం ఆద్యంతం ఉల్లాసంగా.. ఉత్సాహంగా సాగింది. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి నగర మేయర్ గుండు సుధారాణి, భద్రకాళి దేవాలయం ప్రధాన అర్చకుడు భద్రకాళి శేషు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావి తరాలకు అందించాలన్న లక్ష్యంతోనే గత 22 సంవత్సరాలుగా నరకాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. పండుగల విశిష్ఠత, ఆచారాలను నేటి యువతకు అర్థమయ్యేలా చెప్పేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. సనాతన ధర్మం విశ్వమానవ సౌభ్రాతృత్వానికి బాటలు వేస్తుందన్నారు. దుష్ఠ శిక్షణ కోసమే భగవంతుడు అవతరిస్తాడని గుర్తు చేశారు. మనలోని చెడు అలవాట్లు, లక్షణాలను విడనాడిన నాడే మన జీవితంలో వెలుగులు నిండుకుంటాయన్నారు. అలనాడు నరకాసురుడి నుంచి ప్రజలను రక్షించేందుకు శ్రీకృష్ణుడు సత్యభామతో కలిసి రాక్షస సంహారం చేశారన్నారు. ఈ సంతోషానికి గుర్తుగా దీపావళి పర్వదినాన్ని నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. సనాతన ధర్మాన్ని రక్షించేందుకు ఎన్ని అవరోధాలు వచ్చినా తుదకు ధర్మానిదే విజయమన్నారు.

**ఆకట్టుకున్న బాణసంచా..**

అనరంత నిర్వహించిన నరకాసుడి దహన కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. కళ్లు చెదిరే బాణ సంచా అందరినీ ఆకట్టుకుంది. బాంబుల మోతతో ఆ ప్రాంతం మొత్తం దద్దరిల్లింది. సుమారు అరగంటకు పైగా టపాసుల మోతలు, మిరుమిట్లు గొలిపే విన్యాసాలు అందరినీ మంత్ర ముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు ప్రజలు అధిక మొత్తంలో తరలి వచ్చారు. అయితే సాయంత్ర కురిసిన వర్షంతో నిర్వాహకుల్లో కొంత ఆందోళన నెలకన్నప్పటికీ నరకాసుర వధ కార్యక్రమం సజావుగా సాగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

**కృష్ణ, సత్యభామలతో ఊరేగింపు..**

ఉర్సు ప్రతాప్ నగర్ నుంచి సాయంత్రం 5గంటలకు శ్రీ కృష్ణ, సత్యభామల వేషదారణలో నిర్వహించిన ఊరేగింపు అందరినీ ఆకట్టుకుంది. స్థానిక కళాకారుల చెక్క భజనలు, మేళతాళాలతో పురవీధుల గుండా రథంతో నిర్వహించిన ఊరేగింపులో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రథం ఉర్సు గుట్ట కుడా ప్రాంతానికి చేరుకునేందుకు గంటకు పైగానే పట్టింది. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా దాతలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు మెమెంటోలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవితోపాటు ప్రధాన కార్యదర్శి శతపతి శ్యామల రావు, కోశాధికారి కనుకుంట్ల రవి, మహిళా విభాగం ప్రతినిధి మరుపల్ల భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షులు వనం మధు, సహాయ కార్యదర్శులు ఆవునూని రాంమూర్తి, కోరె సాంబమూర్తి, కార్యనిర్వాహక కార్యదర్శులు వనం కుమార్, ఆవునూని రామన్న, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, ఆర్గనైజర్లు మాటేటి శ్యామ్, దూడ కొమురెల్లి, మిర్యాల ఆదిత్య, నాగవెల్లి రంజిత్, కుండె రాజు, గౌడ రాము, కార్యవర్గ సభ్యులు అన్న కుమారస్వామి, కుడాకాల సాంబశివరావు, మరుపల్ల శివ, చింత కుమార్, అంకం రామనాథం, పోలెపాక మల్లేశం, తౌటం నర్సింహ, కొమ్ము రాజు, పోలం రంజిత్, వంద పవన్, కనుకుంట్ల శివసాయి, కంది అఖిల్ సాయి, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.



















EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com